# ఉత్సాహంగా హరితోత్సవం



సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఠాణాలు, ట్రాఫిక్ పీఎస్‌లు, ఏసీపీ డివిజన్ కార్యాలయాలు, డీసీపీ జోనల్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు ఉత్సాహంగా మొక్కలు నాటి హరితోత్సవాన్ని నిర్వహించారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తొలుత కమిషనరేట్‌లో సపోట మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిషనర్‌తో పాటు సైబరాబాద్ అదనపు సీపీ అవినాష్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ్‌నాయక్, డీసీపీ(అడ్మిన్) యోగేశ్ గౌతమ్, ఉమెన్ అండ్ చైల్డ్ వింగ్ డీసీపీ నితికా పంత్, ఈఓడబ్ల్యూ డీసీపీ దార కవిత తదితరులు సైతం కమిషనర్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. సోమవారం ఒక్కరోజే కమిషనరేట్ పరిధిలో 59వేల మొక్కలు నాటినట్లు కమిషనరేట్ వర్గాలు వెల్లడించాయి.

*– సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ)*



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన హరితహారంలో యూసుఫ్‌గూడలోని ఫస్ట్ బెటాలియన్‌లో టీఎస్ఎస్‌పీ అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా, కమాండెంట్ ఏకే మిశ్రా మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కెపి. సత్యనారాయణ, రంగా రెడ్డి, బి.జవహర్‌లాల్, ఆర్ఐలు టి.ధర్మారావు, టి.సాంబయ్య, ఆర్.శంకర్, జాఫర్, రాజేశం, ఆర్ఎస్ఐలు, ఫస్ట్ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

*– జూబ్లీహిల్స్, జూన్ 19 :*



రంగారెడ్డి జిల్లా కొండాపూర్ రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో జిల్లా ఉప రవాణా శాఖ అధికారి ప్రవీణ్‌రావు సోమవారం మొక్కలు నాటారు. ఆయనతో పాటు సీనియర్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, వాసులతో పాటు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

*– సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ):*



ఫతేనగర్ మురుగునీటి శుద్ధి కేంద్రం ప్రాంగణంలో జలమండలి ఎండీ దాన కిశోర్ మొక్కలు నాటారు. హరితోత్సవం సందర్భంగా జలమండలి ఆధ్వర్యంలోని అన్ని ఎస్టీపీల ప్రాంగణాల్లో ఈడీ డాక్టర్ ఎం.సత్యనారాయణ, డైరెక్టర్లు, సీజీఎం, జీఎంలు మొక్కలు నాటారు.

*– సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ*



దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం సంస్థ సీఎండీ జి.రఘుమారెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ టి.శ్రీనివాస్, కె.రాములు, సీహెచ్. మదన్‌మోహన్‌రావు, పి.నరసింహారావు, ఎస్.స్వామి రెడ్డి, జి.గోపాల్, సీవీఓ కె.మురళీధర్ రావు, సీజీఎంలు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

*– సిటీబ్యూరో, జూన్ 19 నమస్తే తెలంగాణ*




టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్ యూనిట్‌లో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ హనుమంతరావు, జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి, సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్ వ్యవస్థాపకులు శ్రీనివాస్‌రావు, జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ, జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పబ్లిక్ గార్డెన్ నుంచి గన్‌పార్కు అమరవీరుల స్తూపం వరకు ర్యాలీగా వెళ్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

*– సుల్తాన్‌బజార్,జూన్ 19*



బండ్లగూడలోని మైనార్టీ పాఠశాలలో మొక్కలు నాటిన మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు ఏకే ఖాన్ తదితరులు.. *– మణికొండ, బండ్లగూడ, జూన్ 19*




రాష్ట్ర విద్య, సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ( టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ) కార్యాలయంలోసంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి మొక్కలు నాటారు.

*– హైదరాబాద్, జూన్ 19 నమస్తే తెలంగాణ*



తెలంగాణ పోలీసు అకాడమీలో రాష్ట్ర హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్ మొక్కలు నాటారు. పోలీసు అకాడమీ డైరెక్టర్ సందీప్ శాండిల్య, జాయింట్ డైరెక్టర్ నవీన్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్లు అనసూయ, రాఘవరావు, శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి, గంగారెడ్డి, వెంకట్‌రావు, రమణ, గోపాల్, డీఎస్పీలు ఇతర అధికారులు పాల్గొని మొక్కలు నాటారు.

*– బండ్లగూడ, జూన్ 19*



నిమ్స్ దవాఖానలో డైరెక్టర్ డాక్టర్ బీరప్ప మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. సత్యనారాయణ, డాక్టర్ లక్ష్మీ భాస్కర్, డాక్టర్ శాంతివీరు, డాక్టర్ సాయిబాబా, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ నగేశ్, డాక్టర్ ఆసీఫ్, సత్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

*– ఖైరతాబాద్, జూన్ 19 :*



కొత్తగూడ బొటానికల్ గార్డెన్‌లో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారంలో ప్రభుత్వ విప్ గాంధీ, టీఎస్ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు మొక్కలు నాటారు.

*– శేరిలింగంపల్లి, జూన్ 19*



లాలాపేటలోని విజయ డైయిరీలో నిర్వహించిన హరితహారంలో తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమైఖ్య లిమిటెడ్ (టీఎస్‌డీడీసీఎఫ్) చైర్మన్ సోమ భరత్‌కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అధార్ సిన్హా (రిటైర్డ్ ఐఏఎస్) మొక్కలు నాటారు. డైయిరీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

*– అడ్డగుట్ట, జూన్ 19*

## తిరోగమన దిశలో మోదీ పాలన : ఆర్.కృష్ణయ్య

కాచిగూడ,జూన్ 19: ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో భారతదేశం తిరోగమన దిశలో పయనిస్తున్నదని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బీసీ యువజన అధ్యక్షుడు నీలం వెంకటేశ్ అధ్యక్షతన సోమవారం కాచిగూడలోని ఓ హోటల్‌లో రాష్ట్ర బీసీ యువజన సంఘం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆర్.కృష్ణయ్య, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ప్రకటించిన 14 కుల వృత్తులకే కాకుండా, బీసీల్లో ఉన్న 130 కులాలకు లక్ష రూపాయల పథకం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని వీహెచ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.లక్ష్మణ్‌యాదవ్, సత్యం, భూపేశ్‌సాగర్, నందగోపాల్, రాజ్‌కుమార్, సి.రాజేందర్, ఉదయ్, అనంతయ్య, పి.రాంమ్మోహన్, అంజి, రామకృష్ణ, బీసీ యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భర్తను హత్య చేసిన భార్యకు యావజ్జీవశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జూన్ 19 (నమస్తే తెలంగాణ): ఏడడుగులు కలిసి నడిచిన భర్తను తన ప్రియుడైన మైనర్‌తో కలిసి కిరాతకంగా హత్య చేసిన నిందితురాలు మెండెం ప్రవల్లిక (32)కు యావజ్జీవకారాగార శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి శ్రీమతి జి.భవానీ చంద్ర తీర్పునిచ్చారు. అదనపు పీపీ కస్తూరి బాయి కథనం ప్రకారం.. కోదాడ మండలం నల్లబండగూడేంకు చెందిన మెండెం పుల్లయ్యకు అదే ప్రాంతానికి చెందిన నిందితురాలు ప్రవల్లికతో వివాహం జరిగింది. పుల్లయ్య కోదాడ వ్యవసాయ మార్కెట్‌లో ఉద్యోగం చేశాడు. అయితే, హైదరాబాద్‌కు బదిలీ కావడంతో కుటుంబంతో వచ్చి ఎల్‌బీనగర్‌లో నివాసమున్నాడు. అప్పటికే వారి సమీప బంధువైన బాలుడితో నిందితురాలికి వివాహేతర సంబంధం ఉన్న విషయం తెలుసుకున్న భర్త పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టగా ఇరువురిని మందలించి పంపించారు. 2016, సెప్టెంబర్ 23న ఎల్‌బీనగర్‌లో ఉన్న ఇంటికి బాలుడు వచ్చి తన ప్రియురాలితో ఉండగా భర్త మందలించాడు. అదేరోజు రాత్రి మద్యం సేవించి ఇంట్లో ఉండగా.. ఇద్దరు కలిసి తీవ్రంగా దాడి చేసి హత్య చేశారు. మరుసటి రోజు తన ప్రియుడితో కలిసి తన భర్త శవాన్ని బైక్‌పై వారి స్వగ్రామానికి తరలిస్తుండగా ఓఆర్ఆర్ సమీపంలో పోలీసులకు అనుమానం వచ్చి ప్రశ్నించగా విషయం బయటకు వచ్చింది.